క్లుప్తంగా

డేటా ఎంట్రీ పరిశీలన



డేటా ఎంట్రీ వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఆర్డీఓ రమణారెడ్డి

డిండి : మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవన్‌లో చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని మంగళవారం దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డేటా ఎంట్రీ నమోదు ఆలస్యం కాకుండా ఈనెల 30లోగా పూర్తయ్యేలా చూడాలని, అందుకు సంబంధించి అవసరమైన కంప్యూటర్లు, ఆపరేటర్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలంలో మొత్తం 12వేల 280కుటుంబాల సర్వే ఫారాలకుగాను ఇప్పటి వరకు 4వేల 200కుటుంబాల డేటా ఆన్‌లైన్‌లో నమోదు పూర్తి చేసినట్లు ఎంపీడీఓ వెంకన్న ఆర్డీఓకు వివరించారు. ఆయన వెంట తహసీల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా తదితరులున్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ టౌన్ : నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో ఈనెల 24న జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణంలోని శిష్య పాఠశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు కారుణ్య, సంతోష్, కీర్తన పరుగుపందెంలో, త్రో బాల్‌లో జావేలియన్‌లు డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారితో పాటు జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ అలుగుబెల్లి శిరీషలు, ఉపాధ్యాయులు అభినందించారు.


మాజీ ఎమ్మెల్సీ కవితకు వినతి



మాజీ ఎమ్మెల్సీ కవితకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : ప్రజా పాలన పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై పోరాడేందుకు భవిష్యత్ కార్యాచరణకు సిద్ధమవుతున్న మాదిగ హక్కుల దండోరాకు అండగా ఉండాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితను మంగళవారం హైదరాబాద్‌లో ఆ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై మాదిగ దండోర నేతలు వినతిపత్రం అందజేశారు. వారిలో మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపకుడు మల్లేష్, రాష్ట్ర అధ్యక్షుడు మెండికత్తి లింగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య, మహిళా కన్వీనర్ రేఖ, రోజా, గిరి తదితరులున్నారు.


విద్యార్థులకు అభినందన



మెడల్స్‌తో సెయింట్ జోసఫ్ విద్యార్థులు

పెద్దవూర : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలోని కలవల గ్రామంలో ఈనెల 23, 24, 25తేదీల్లో జరిగిన 68వ రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ అండర్- 17 నెట్‌బాల్ పోటీల్లో నాగార్జునసాగర్‌లోని హిల్‌కాలనీ సెయింట్ జోసఫ్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. పతకాలు సాధించిన సభానర్, కీర్తన, రిజ్వానా, సుప్లవిరాజ్, మహేశ్వరి, దీప్తి, కరుణ, దివ్య, సింధూ, పృథ్వీరాజ్, సైఫుద్దీన్, సాయికృష్ణను పాఠశాల హెచ్‌ఎం లలిత, ఉపాధ్యాయులు అభినందించారు.

లింగంగౌడ్‌కు సన్మానం



జాజుల లింగంగౌడ్‌ను సన్మానిస్తున్న విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : ప్రజా సమస్యలతో పాటు విద్యార్థుల సమస్యలపై పోరాడే ఉద్యమనేత, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్‌ను మంగళవారం రవీంద్ర భారతిలో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి ఘనంగా సత్కరించి అభినందించారు. తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు బడేసాబ్ అధ్యక్షతన జరిగిన రాజ్యాంగ కవి సమ్మేళనంలో లింగంగౌడ్‌కు సన్మానం చేశారు.

నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయం

● దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ : రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ : నియోజకవర్గ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఇద్దంపల్లి నుంచి ఎర్రగుంటపల్లి వరకు రూ.2కోట్ల 70లక్షలతో నూతనంగా నిర్మించనున్న బీటీరోడ్డు నిర్మాణ పనులతో పాటు అంగన్‌వాడీ, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని తండాలు, గ్రామాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి, ప్రత్యేక అధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీఓ డానియల్, నాయకులు ఆలంపల్లి నర్సింహ, నాయిని జమునా మాధవరెడ్డి, శ్రీధర్, వేణుధర్‌రెడ్డి, పల్లా నర్సింహారెడ్డి, నల్లగాసు జాన్‌యాదవ్, సురేష్‌గౌడ్, తదితరులున్నారు.

కొండమల్లేపల్లి : నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండలంలోని దోనియాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. రుణమాఫీ కాని రైతులకు డిసెంబర్ నాటికి మాఫీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునమాధవరెడ్డి, దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, వేణుధర్‌రెడ్డి, మేకల శ్రీనివాస్, అబ్బనబోయిన శ్రీనివాస్‌యాదవ్, బొడ్డుపల్లి సైదులు, నీలం శ్రీనివాస్, మాడ్గుల యాదగిరి, ముత్యాలు, రవినాయక్, హరికృష్ణ, పీఆర్‌ఏఈ తిరుపతయ్య, డీఈ జీవన్‌సింగ్, ఏఈ ఇందిరా, ఎంపీడీఓ బాలర్‌రాజురెడ్డి, ఏపీడీ యామిని, శ్రీనివాస్‌యాదవ్, జితేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో మండలంలో..

చింతపల్లి మండలంలోని ధైర్యపురితండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బాలునాయక్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, ఎరుకల వెంకటయ్యగౌడ్, అంగిరేకుల నాగభూషణం, హరినాయక్, జంగిటి నర్సింహ, రవినాయక్, శ్రీనివాస్‌యాదవ్, యాదగిరి పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే సీఎం ధ్యేయం

డిండి : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు చందంపేట మండలంలోని కాత్రావత్‌తండా, నేరేడుగొమ్ము మండలంలోని పెద్దమునిగల్ గ్రామంలో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, యాదగిరిరావు, విజయేందర్‌రెడ్డి, గడ్డమీది సాయి, కాశన్న, భీముడునాయక్, వెంకటేష్, లక్ష్మణ్, ఖలీం, సలయ్య, లక్ష్మారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



హాలియా : గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా : గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనుముల మండలంలోని పంగవానికుంట గ్రామంలో రూ.20లక్షల ఉపాధిహామీ నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అదే విధంగా తిరుమలగిరి(సాగర్) మండలంలోని రాజవరం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో పీసీసీ డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ కలసాని చంద్రశేఖర్, ఎంపీడీఓ సుజాత, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, యడవెల్లి నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చింతల చంద్రారెడ్డి, వెంపటి శ్రీనివాస్, రంగారెడ్డి, వల్లభరెడ్డి, భిక్షంరెడ్డి, పంచాయతీరాజ్ డీఈ రామాంజనేయులు, ఏఈ సైదులు, ఇన్‌చార్జ్ ఏపీఓ ప్రవీణ్ ఉన్నారు.

పెద్దవూర : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, నియోజకవర్గ స్పెషల్ అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీఓ ఉమాదేవి, మండల విద్యాధికారి తరి రాము, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ జ్యోత్స్న, ఏఈ నాగలక్ష్మి, చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు గిరి, నరేందర్‌రెడ్డి, వెంకటయ్య, మురళి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

త్రిపురారం : ప్రజా సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే సాధ్యమని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిడమనూరు మండలంలోని ముప్పారంలో నిర్వహించిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమానికి ఆయన హాజరై రూ.15లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన అంకతి సత్యం, ఎంపీడీఓ వెంకటేశం, వైస్‌చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మైసయ్య, లక్ష్మీనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకుడు ఉడవెల్లి వల్లపురెడ్డి, ముంగి శివమారయ్య, కొండ శ్రీనివాస్‌రెడ్డి, నందికొండ రాజేశ్వరి, మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చామలోనిబావి గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల రేణుశ్రీ రామలింగం, నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, చినసత్తయ్యయాదవ్, పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, వెంకన్న, జగదీశ్వర్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

● మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ అర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మాడుగులపల్లి మండలంలోని తోపుచర్ల, మిర్యాలగూడ మండలంలోని జాలుబాయితండా, దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, నాయకులు స్కైలాబ్ నాయక్, పొదిల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అడవిదేవులపల్లి : ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బాల్నేపల్లి, చిట్యాల గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవంలో భాగంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కింద మంజూరైన నిధులతో సీసీరోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ, రైతుల పార్టీ అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ఎంతో కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, నాయకులు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు బాలునాయక్, నాయకులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

మాడుగులపల్లి(వేములపల్లి): మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల్లోని గ్రామాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండలం తోపుచర్ల, కన్నెకల్ గ్రామాల్లో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాలు, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరంవారు మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మాడుగులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు మోహన్, మాధుసూదన్ రెడ్డి, నిరంజన్‌గౌడ్, యాదయ్య తదితరులున్నారు.

మాదిగలకు హోంమంత్రి పదవి ఇవ్వాలి

హాలియా : రాష్ట్రంలోని మాదిగల జనాభా లెక్కల ప్రకారం హోంశాఖ మంత్రి పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహించిన విద్యార్థి సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26లోపు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల నాయకులు ఆదిమల్ల శ్రీనివాస్, ముదిగొండ శివకుమార్, పట్నం విజయ్, తెలకపల్లి శివ, కొండ మహేందర్, తక్కెలపల్లి నిత్య, కొండల్, రాకేష్, జశ్వంత్‌కుమార్, కార్తీక్ ఉన్నారు.



మాట్లాడుతున్న ముదిగొండ వెంకటేశ్వర్లు

కోట మైసమ్మ ఆలయ వార్షికోత్సవాలు



కోటమైసమ్మ ఆలయానికి బోనాలతో వస్తున్న భక్తులు

త్రిపురారం : నిడమనూరు మండలంలోని ఇండ్ల కోటయ్యగూడెం గ్రామశివారులో గల శ్రీకోటమైసమ్మ తల్లి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించారు. ఆలయ ఫౌండర్ చౌటి ఆంజనేయులు పద్మ దంపతుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల నడుమ కార్యక్రమాలు చేపట్టారు. మంగళవారం మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో దీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ నవీన్‌కుమార్, పూజారి పద్మ, సిబ్బంది యాదయ్య, రాజు, రమణయ్య, శ్రీనివాస్, కోటయ్య, వెంకన్న తధితరులు పాల్గొన్నారు.

సీపీఎం బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలో డిసెంబర్ 2న నిర్వహించే సీపీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రజా సమస్యలే ఎజెండాగా బహిరంగ సభలో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని, పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రూపొందించే ఉద్యమాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, యువజనులు సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు రవినాయక్, నాయకులు మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, వినోద్‌నాయక్, పరశురాములు, రామారావు, యేసు పాల్గొన్నారు.

పేదలపై పన్నుల భారం మోపుతున్న కేంద్రం



ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

హాలియా : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సంపన్నులకు రాయితీలు ఇస్తూ పేదలపై పన్నుల భారాన్ని మోపుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకుడు షేక్ అన్వర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పొదిల వెంకన్న, షేక్ సైయ్యద్ హుస్సెన్, ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, దంతాల యాదయ్య, శ్రీను, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఐఎన్‌టీయూసీ నాయకులు పగడాల లక్ష్మయ్య, యూసుఫ్, కాశమ్మ ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



కరపత్రాలు విడుదల చేస్తున్న అధికారులు

పెద్దవూర : తండాల్లో మౌలిక వసతులు కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం ధర్తీ ఆబజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభ్యాన్ పథకంతో ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ డీటీడీఓ ఎస్పీ రాజ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు తుంగతుర్తి, చలకుర్తి గ్రామాల్లో గ్రామసభ నిర్వహించి ఈ పథకంపై గిరిజనులకు అవగాహన కల్పించారు. అనంతరం పథకానికి సంబంధించి కరపత్రాలను మండల అధికారులతో కలిసి విడుదల చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.ఉమాదేవి, మండల విద్యాధికారి తరి రాము, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారులు బాలకృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

భగవద్గీతపై ప్రచారం



ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

డిండి : మండల పరిధిలోని బొగ్గులదొన గ్రామంలో నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట త్రైత సిద్ధాంతం ప్రబోద సేవా సమితి ఇందు జ్ఞానవేదిక ఆధ్వర్యంలో మంగళవారం భగవద్గీతపై ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆ కమిటీ అధ్యక్షుడు మనోహర్ హాజరై ప్రజలకు భక్తిమార్గం గురించి వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజలు ఉన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మృతికి సంతాపం

మిర్యాలగూడ టౌన్ : దామరచర్ల మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వట్టిపు ఆశీర్వాదం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అతడి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాధవి సిద్దయ్య, దుర్గాప్రసాద్ ఉన్నారు.

రాజ్యాంగంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

మిర్యాలగూడ టౌన్ : భారత రాజ్యాంగ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మండల విద్యాశాధికారి ఎం.బాలాజీనాయక్ అన్నారు. మంగళవారం దామరచర్ల మండలంలోని బొత్తలపాలెంలోని ఆదర్శ పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి, అయూబ్ ఖాన్, బాబ్లా తదితరులున్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో...

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామచంద్రాగూడెంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దైద శ్రీనివాస్, నాయకులు భాస్కర్, కిరణ్, రాములు, గోపి, రామ్, నాగయ్య, సందీప్, సురేందర్ ఉన్నారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

డిండి : మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయం, దొంతినేని నరసింహరావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం అధికారులు, అధ్యాపకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయాల్లో రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ గోపాల్‌రెడ్డి భారత రాజ్యాంగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ వెంకన్న, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ముస్తఫా, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగాన్ని దేశపౌరులు గౌరవించాలి

కొండమల్లేపల్లి : భారత రాజ్యాంగాన్ని దేశపౌరులు గౌరవించాలని ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ కమిటీ కన్వీనర్ జిల్లా రాములు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో ఎస్ఐ రామ్మూర్తి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో యేకుల రాజారావు, ధర్మపురం శ్రీను, యేకుల సురేష్, గ్యార యాదగిరి, ఊరె సురేష్, చేపూరి రాజేష్, వెంకన్న, కూర సాలయ్య, సంజీవ, ప్రసాద్, లక్ష్మయ్య, శోభన్‌బాబు, రవి,

జెడ్పీహెచ్‌ఎస్‌లో..

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవూర : ప్రజాస్వామ్యానికి పరిరక్షణ భారత రాజ్యాంగమని ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పెద్దవూర : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి



కొండమల్లేపల్లి : జెడ్పీ హెచ్‌ఎస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఉపాధాయులు

కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : పట్టణంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పట్టణంలోని భారత రాజ్యాంగ నిర్మాణ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కంబాలపల్లి వెంకటయ్య, ఆంజనేయులు, ప్రభు, వెంకటేష్, శంకర్, నవీన్ ఉన్నారు.

అయ్యప్ప మహాపడి పూజ



అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : పట్టణ పరిధిలోని ఈదులగూడెంలో గల శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మంగళవారం 18వ పడి సందర్భంగా ముదిరెడ్డి యాదగిరిరెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహాపడి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక కౌన్సిలర్‌లు బండి యాదగిరిరెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొని అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు మాలి శ్రీనివాస్‌రెడ్డి, ఇటికాల సైదులు, అంబటి నవీన్‌రెడ్డి, వల్లపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, స్థానికులు తదితరులున్నారు.

పడిపూజను జయప్రదం చేయాలి

హాలియా : పట్టణంలోని పాత ఐటీఐ కళాశాల్లో నేడు (బుధవారం) నిర్వహించనున్న మహా పడి పూజ మహోత్సవాన్ని అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని గురుస్వాములు మోహన్‌రావు, గౌనీ రాజారమేష్ యాదవ్, పెద్దిరెడ్డి ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం : మండలంలోని కామరెడ్డిగూడెం సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా వివిధ గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని త్రిపురారం విద్యుత్ ఏఈ బాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కామరెడ్డిగూడెం, కంపాలపల్లి, కొణతాలపల్లి, బృందావనపురం, జి అన్నారం, దుగ్గెపల్లి, మునగబావిగూడెం, లక్ష్మీపురం గ్రామాలకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవం

త్రిపురారం : ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన విజయోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. మహిళా సంఘం సభ్యులు, గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాలతో సన్మానించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు ఎన్నెస్పీ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయకుమారి, సూపరింటెండెంట్ దయాకర్‌రెడ్డి, ఏపీఓ శ్యామల, ఎంఈఓ రవినాయక్, కార్యదర్శి రాజేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

గుర్రంపోడు : మండలంలోని చామలోనిబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు రామస్వామి నరేందర్‌రెడ్డి కాలువిరగడంతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అతడిని పరామర్శించి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రామలింగం ఉన్నారు.

మండలంలోని పాల్వాయి గ్రామానికి చెందిన అందుగుల లాస్య అనే బాలిక అనారోగ్యంతో ఇబ్బందులు పడుతుండడంతో హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం కుటుంబానికి రూ.15వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు అన్వేష్‌రెడ్డి, కేస నరేష్, సాయిచంద్ర, రిషి, అంజి పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడికి వినతి

కొండమల్లేపల్లి : రాష్ట్రంలోని ఆదర్శ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పీజీటీ, టీజీటీ ఉపాధ్యాయులను ప్రభుత్వంలో విలీనం చేసి 010 కింద వేతనాలు అందించాలని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట టీఎంటీయూ ప్రెసిడెంట్ రాజుజాదవ్, టీఎంటీయూ జిల్లా ప్రెసిడెంట్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రవీందర్‌రెడ్డి ఉన్నారు.

ఆలయంలో అభిషేకం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి మంగళవారం సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రధాన అర్చకుడు శ్రీ చరణ్ రామచంద్రన్ వేదమంత్రోత్సవాల మధ్య స్వామివారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు.